క్లుప్తంగా

ఘనంగా వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం



వెల్దుర్తి: మాచర్ల పట్టణంలో బస్టాండ్ వెనుక భాగంలో వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం స్వామి వారి పుణ్యదం పతులకు శ్రవణా నక్షత్రం పురస్కరించుకుని కల్యాణ మహోత్సవం కార్యక్రమాన్ని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు వీరాంజనేయరెడ్డి, చుండూరు మల్లిఖార్జునరావుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉదయం నుంచి స్వామి వారిని భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం పలువురు పుణ్యదంపతుల సమక్షం లో స్వామి వారికి అభిషేకాలు జరిపి కల్యాణ మహోత్సవాన్ని జరిపారు. అనంతరం భక్తులకు ఈఓ శ్రీగిరిరాజు నర్సింహబాబు ఆధ్వర్యంలో తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

నేడు నాగేంద్రస్వామి దేవస్థానం తిరునాళ్ల



గోలి(రెంటచింతల): మండలంలోని గోలి గ్రామ శివార్లోని అతిపురాతనమైన నాగేంద్రస్వామి వారి దేవస్థానంలో వెలసిన శ్రీ దుర్గామల్లేశ్వరి, శ్రీ నీలంపాటి అమ్మవారు, శ్రీ అభయ ఆంజనేయ స్వామి తిరుణాళ్లను ఆదివారం నిర్వహించేం దుకు సర్వం సిద్ధమైనట్లు ఆలయ అర్చకులు అప్పయ్యస్వామి, రామరాజు కేశవరావు శని వారం తెలిపారు. అమ్మవారికి ఉదయం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించనున్నట్లు వెల్ల డించారు. ఈ తిరుణాళ్ల మహోత్సవంలో పాల్గొనేందుకు వివిధ గ్రామాల నుంచి తరలి వచ్చిన వేలాదిమంది భక్తులకు మహాఅన్నదానం చేయనున్నట్లు తెలిపారు. రాత్రి 7 గంటలకు తిరు ణాళ్ల సందర్భంగా 5 కుంకుమబండ్లు కట్టి గ్రామంలో మేళతాళాలతో భారీగా బాణ సంచా కాలుస్తూ గ్రామోత్సం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.

ఎస్‌కేబీఆర్ అధ్యాపకుడికి డాక్టరేట్



వెల్దుర్తి: మాచర్ల పట్టణం లోని ఎస్‌కేబీఆర్ ప్రభు త్వ డిగ్రీ కళాశాలలో ఇం గ్లిషు అధ్యాపకుడుగా పనిచేస్తున్న ఓర్సు కాశిబాబుకు సెంట్రల్ యూని వర్సిటీ ఆఫ్ హైదరాబాద్ వారు డాక్టరేట్ పట్టాను ప్రధానం చేసినట్లు ప్రిన్సిపాల్ జె లక్ష్మీ కుమారి తెలిపారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పొలిటికల్ డిస్కషన్ త్రూ ఆన్‌లైన్, పొలిటికల్ న్యూస్ శాట్రీస్ ఇన్ ఇండియా, మల్టీ మోడల్ ఎనాలసిస్ వంటి అంశాల పై పరిశీలన చేసినందుకు గాను ఈ డాక్టరేట్‌ను అందుకున్నార న్నారు. ఈ సందర్భంగా కళాశాలలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది శుభాభినందనలు తెలిపారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి



దుర్గి: తనకున్న మూడు ఎకరాల పొలంలో నూత నంగా బోరు వేయించడంతో పాటు పుష్కలంగా పడిన సందర్భంగా ఆదివారం తన పొలంలో గం గమ్మ తల్లికి పూజలు నిర్వహించి మొక్కు తీర్చు కుందాం అనుకున్న తరుణంలో రోడ్డు ప్రమాదం రూపంలో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు మండలం పరిధిలోని మించాలపాడు గ్రామానికి చెందిన శీలం లక్ష్మయ్య (38) శని వారం సంతకావడంతో జీవాలను అమ్ముకునేం దుకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో పోలేపల్లి అడ్డరోడ్డు వద్ద వేగంగా వస్తున్న సిమెంట్ లోడు లారీ, బైకు ఢీకొనడంతో లక్ష్మయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. అదే గ్రామానికి చెందిన కం దారపు కొండలు కాలు విరిగిపోవడంతో తీవ్రగా యాల పాలయ్యాడు. ఆదివారం ఆ ఇంట పండగ వాతావరణం ఉండాల్సిన సమయంలో లారీ మృ త్యు రూపంలో ఆ ఇంట విషాదఛాయలు అల ముకున్నాయి. మృతునికి భార్య, బాబు, పాప సంతానం ఉన్నారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు, బంధువులు మృతుని ఇంటికి చేరుకుని సంతాపం వ్యక్తం చేశారు.

పొందుగలలో ఇఫ్తార్ విందు

దాచేపల్లి: మండలంలోని పొందుగల గ్రామం లో శుక్రవారం రాత్రి ఇఫ్తార్ విందునిర్వహిం చారు. గ్రామ ఉపసర్పంచ్ నన్నేసైదా ఆధ్వ ర్యంలో ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విం దులో ముస్లింలు పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థ నలు అనంతరం షాది ఖానాలో ఇఫ్తార్ విందు ప్రారంభించారు. ఎంపీపీ కటకం జయశ్రీ, జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మాజీ మండల కన్వీనర్ షేక్ జాకిర్ హుస్సేన్, సర్పంచ్ తండా బుడేసా, వైస్ ఎం పీపీ తండా అబ్దుల్ సత్తార్ తదితరులు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ముస్లింలకు శుభాకాం క్షలు తెలిపారు.

సీఎం ఆశయ సాధన కోసం కృషి చేద్దాం

ఎంపీపీ దాసరి చౌదేశ్వరి



జగనన్నే మా భవిష్యత్ ఫ్లే కార్డులను అందిస్తున్న ఎంపీపీ దాసరి చౌదేశ్వరి, వలంటీర్లు, గృహ సారథులు

రెంటచింతల: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలకు అందిస్తూ ఆయన ఆశయ సాధన కోసం కృషి చేద్దామని ఎంపీపీ దాసరి చౌదేశ్వరి అన్నారు. శనివారం మండల కేంద్ర మైన రెంటచింతలలో గృహ సారథులకు, సచివా లయ కన్వీనర్లకు, గ్రామ వలంటీర్లతో కలిసి ఇంటిం టికి తిరుగుతూ మాట్లాడారు. ప్రజలకు సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా..వారి సమస్యలను తెలుసుకుంటూ చేపట్టిన జగనన్నే మా భవిష్యత్...మా నమ్మకం నువ్వే జగన్ కార్య క్రమానికి విశేష స్పందన లభిస్తుందన్నారు. ఇంటిం టికి వెళ్లి స్టిక్కర్లను అంటించి మన ప్రభుత్వం వచ్చి నప్పటి నుంచి ఇప్పటి వరకు 4 సం. కాలంలో పలు సంక్షేమ పథకాల వలన ఎంత లబ్ధి చేకూరిందో వివ రిస్తూ రాబోవు రోజులలో సీఎం జగన్ ప్రజలకు మెరుగైన పాలన అందిస్తారని తెలిపామన్నారు. కార్యక్రమంలో గృహ వలంటీర్లు, సారథులు బూసి రెడ్డి, గూలి వెంకటరెడ్డి, బోయపాటి విజయభాస్కర్ రెడ్డి, షేక్ వలి తదితరులు పాల్గొన్నారు.

విజయపురిసౌత్‌లో జగనన్నే మా భవిష్యత్తు

విజయపురిసౌత్: జగనన్నే మా భవిష్యత్ కార్య క్రమం విజయపురిసౌత్‌లో వాడవాడలా శుక్రవారం ఘనంగా జరిగింది. పార్టీ నాయకులు, గృహ సార థులు, సచివాలయ కన్వీనర్లు ఇంటింటికి వెళ్లి సం క్షేమ పథకాలు వివరించారు. జగనన్న పాలనలో జరుగుతున్న సంక్షేమం అభివృద్ధి వివరించి ఇంటిం టికి స్టిక్కర్లు అంటించి కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సచివాలయం-1 కన్వీనర్ వి రాం బాబు, తోటకూర బ్రహ్మం, లాకా వెంకటరమణ, అప్పలస్వామి, కొప్పవరపు శ్రీను తదితరులు పాల్గొ న్నారు.

ముటుకూరులో..

దుర్గి: వైఎస్సార్ సీపీ అధిష్టానం పిలుపు మేరకు నిర్వహిస్తున్న మా నమ్మకం నువే జగనన్న కార్య క్రమం మండలంలో పలు గ్రామాల్లో విజయవం తంగా కొనసాగుతుంది. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలను వివ రిస్తూ ప్రస్తుత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలకు తేడాను గమనించాలని ప్రజలను కలిసి వివరిస్తున్నారు. ఆయా గ్రామ సచివాలయ కన్వీనర్లు, స్థానిక నాయకులను కలుపుకొని లబ్ధి పొందిన ప్రతి ఇంటికి వెళ్లి పార్టీ అందజేసిన స్టిక్క ర్లను వారి అనుమతితో ఇంటి ఇంటికీ అంటిస్తు న్నారు. రాబోవు రోజులలో సీఎం జగన్ కి అండగా నిలవాలని ప్రజలను కోరారు. అడిగొప్పలలో నిర్వ హించిన కార్యక్రమంలో సర్పంచ్ నలబోతు వెంకటే శ్వర్లు, వైస్ ఎంపీపీ చల్లా శ్రీనివాసరావు, నాలి రామయ్య, ఎంపీటీసీ షేక్ హుస్సేన్, సచివాలయం కన్వినర్ రాయల మధుబాబు, షేక్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు. ముటుకూరు లో జరిగిన ఎంపీపీ ఏచూరి సాయి శంకర్, సర్పంచ్ గొంది నాస రయ్య, సచివాలయం కన్వీనర్ కట్టిబోయిన రవి యార్డు డైరెక్టర్ కొల్లి హనుమయ్య, పుట్ట మారుతి, పలువురు నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృ హసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

పిడుగురాళ్లరూరల్‌లో

పిడుగురాళ్లరూరల్: మాట మీద నిలబడే వ్యక్తిగా ఇప్పటికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహ న్‌రెడ్డి మాత్రమేనని, మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలో 98 శాతం నెరవేర్చిన ఘనత ముఖ్యమం త్రి జగన్‌మోహన్‌రెడ్డిదేనని మండల కన్వీనర్ చల్లా పిచ్చిరెడ్డి అన్నారు. మండలంలోని కరాలపాడు గ్రామంలో మా నమ్మకం నువ్వే జగనన్న, మా భవిష్యత్ నువ్వే జగనన్న కార్యక్రమం నిర్వహిం చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ



విజయపురిసౌత్‌లో ఇంటింటికి తిరిగి స్టిక్కర్లను అంటిస్తున్న కన్వీనర్, గృహసారథులు

రాబోయే తరాలకు మంచి భవిష్యత్ ఉండాలంటే రాష్ట్ర ముఖ్యమంత్రిగా మరలా వైఎస్ జగన్‌మోహన్ రెడి ఉంటేనే సాధ్యమవుతుందన్నారు. అనంతరం సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు కలిసి ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న అందిస్తున్న సం క్షేమ పథకాలను వివరించారు. గ్రామ సర్పంచ్ చల్లా శివారెడ్డి, గద్దం వలి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ చింతా సుబ్బారెడ్డి, గ్రామ ఇన్‌ఛార్జి, మాజీ ఎంపీపీ గండికోట కోటేశ్వరరావు, పిడుగురాళ్ల మం డల సచివాలయ కన్వీనర్ భూమిరెడ్డి యల్లారెడ్డి, సొసైటీ అధ్యక్షులు నంబూరి పుల్లారెడ్డి, మాజీ సొసైటీ ప్రెసిడెంట్ సత్తార్ సీతరామిరెడ్డి, ఎంపీటీసీ అనబోతుల గురవారెడ్డి, పల్నాడు జిల్లా యువజన విభాగ ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి, గ్రామ కన్వీనర్ అబ్దుల్లా, ఇస్మాయిల్, ముడేల శ్రీనివాస రెడ్డి, చల్లా రంగారెడ్డి, మద్దసాని రమణారెడ్డి, బుర్రి రంగారెడ్డి పాల్గొన్నారు.

రైతులకు సేవా భావంతో సేవ చేయాలి



వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డిని సన్మానిస్తున్న నిర్వాహకులు

వెల్దుర్తి: రైతులకు సేవా భావంతో సేవ చేయాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి అన్నారు. శనివారం మాచర్ల పట్టణంలో శ్రీకోదండ రామాలయంలో ఎడిఎ వి జగదీశ్వరరెడ్డి అధ్యక్షతన జరిగిన మాచర్ల నియోజక వర్గం వ్యవసాయ సహాయకులకు జరి గిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అగ్రికల్చర్ అసిస్టెంట్లు రైతులకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలు, ఈ క్రాపు, ఈకేవైసి ఎప్పటిక ప్పుడు చేయాలని, భూ పరీక్షలు నిర్వహించి రైతులకు సలహాలు ఇవ్వాలన్నారు. మాచర్ల యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ వ్యవసాయ సహా యకులు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలు రైతులకు అందించాలన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం రైతులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. కార్య క్రమంలో సీహెచ్ వెంకటేశ్వరరెడ్డి, ఎం మహేశ్వర రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ బత్తుల ఏడుకొం డలు, శీలం మల్లారెడ్డి, ఎస్ నాగిరెడ్డి, ఎటలు లక్ష్మా రెడ్డి, పుల్లారెడ్డి బ్రహ్మారెడ్డి, సంధ్యారాణి, అమీర్‌రె డ్డిలు పాల్గొన్నారు. అనంతరం జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండా రెడ్డి జన్మదినం సందర్భంగా పూలమాల, శాలు వాతో సత్కరించారు. అనంతరం విద్యార్థులు వృ ద్ధాశ్రమంలో బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. సిబ్బంది చక్రధర్ డిగ్రీ కళాశాలలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

దాతల సహకారం అభినందనీయం



చల్లని మజ్జిగను పంపిణీ చేస్తున్న తహసీల్దార్ కట్టెకోట పుల్లారావు

రెంటచింతల: రెంటచింతలకు వివిధ పనులపై కోసం పలు గ్రామాల నుంచి వచ్చే ప్రయాణికు లకు, పాదచారులకు దాహార్తిని తీర్చేందుకు చల్లని మజ్జిగను పంపిణీ చేసేందుకు రెవెన్యూ అధికారులు ముందుకురావడం అభినందనీయమని తహసీల్దార్ కట్టెకోట పుల్లారావు అన్నారు. స్థానిక ఆంధ్రబ్యాంక్ సమీపంలోని మీ-సేవా కేంద్రం వద్ద ఫ్రెండ్స్ ఇన్ నీడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఫ్రెండ్స్ ఇన్ నీడ్ ఫౌండేషన్ అధ్య క్షుడు పేరం చెన్నారెడ్డి, రథసారథుల మండల కన్వీ నర్ పమ్మి సీతారామిరెడ్డి, రెంటాల మాజీ సర్పంచ్ చింతమళ్ళ కిరణ్‌కుమార్, వైఎస్సార్ సీపీ నాయ కులు గొట్టం భాస్కర్‌రెడ్డి, బూసిరెడ్డి, నవులూరి వెం కటరెడ్డి, ఫౌండేషన్ సభ్యులు పేరం రంగారెడ్డి, పోతులూరయ్య చారి పాల్గొన్నారు.

మట్టి నమూనాల సేకరణపై అవగాహన



పంట పొలంలో మట్టి నమూనాల కోసం మట్టిని సేకరిస్తున్న రైతు భరోసా సిబ్బంది

పిడుగురాళ్లరూరల్: భూమిలో సూక్ష్మ పోషకాలు అధికంగా ఉంటే భూసార పరీక్షలు చేయించుకుని దానికి అనుగుణంగా లోపాలను సవరించుకో వాలని జిల్లా వనరుల కేంద్రం, వ్యవసాయ డీడీఏ ఎం.శివకుమారి అన్నారు. మండలంలోని కామేపల్లి గ్రామంలో రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ సిబ్బందికి భూ పరీక్షల నమూనాలు, మట్టి పరీక్షకై నమూనాలు తీయు విధానం, భూసార ఆవశ్యక తపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు విచక్షణ రహితంగా రసాయన ఎరువులు, పురుగు మందు లను వాడడం వల్ల పంట భూమి చౌడు భారుతుం దన్నారు. ఉప, సూక్ష్మ పోషకాల లోపాలు ఏర్పడు తున్నాయన్నారు. దీంతో సాగు ఖర్చులు అధికమవు తున్నాయన్నారు. దీని పరిష్కార మార్గం ఒక్కటేనని అది భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడట మేనన్నారు. అనంతరం భూసార పరీక్షలు ఎలా తీయాలి, ఎలా సేకరించాలని అనే సమస్యలపై అవగాహన కల్పించారు. పిడుగురాళ్ల ఏడీఏ కృష్ణదే వరాయులు మాట్లాడుతూ తోట పంటల నమూ నాలు ఎలా సేకరించాలని, నైపుణ్యాతను ఎలా పెం చుకోవాలనే విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏఓ శ్రీనివాస్‌రెడ్డి, 16 గ్రామాల రైతు భరోసా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దాచేపల్లి: మండలంలోని దామాలపాడు గ్రామంలో మట్టి నమూనా సేకరణ కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ అధికారులు శనివారం చేపట్టారు. మండల వ్యవసాయ శాఖ అధికారి పాపకుమారి ఆధ్వర్యం లో జరిగిన కార్యక్రమంలో డీడీఏ శివకుమార్, ఏడీఏ శ్రీకృష్ణదేవరాయలు పాల్గొని ఆర్బీకే సిబ్బం దికి అవగాహన కల్పించారు. అనంతరం రైతుల పొలాల్లో నుంచి మట్టి నమూనాలు సేకరించారు. మట్టి నమూనా సేకరించిన రైతులకు సాయిల్ హెల్త్ కార్డులు అందిస్తామని వ్యవసాయ శాఖ అధికా రులు తెలిపారు.

రైతులకు అండగా ఉండాలి

దాచేపల్లి రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు అండగా ఉండాలని ఎంపీపీ కటకం జయశ్రీ అన్నారు. మండలంలోని దామాలపాడు రైతు భరోసా కేంద్రంలో మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం శనివారం నిర్వహిం చారు. సమావేశంలో ఎంపీపీ జయశ్రీ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ముఖ్యమం త్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని, రైతుల కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అందించాలని సూచించారు. జెడ్పీటీసీ మూలగొం డ్ల ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ అధికా రులు ఆర్బీకేల్లో అందుబాటులో ఉండి, పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని, అధిక దిగుబడులు సాగించేలా రైతులకు సూచనలు ఇవ్వా లన్నారు. సమావేశంలో సర్పంచ్ జంగా సురేష్, ఏఓ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

గుడి వివాదంలో వ్యక్తిపై దాడి



గాయాలైన ఎలగాల వెంకట్రామయ్య



వీపు భాగంలో గాయాలైన ఎలగాల వెంకట్రామయ్య

పిడుగురాళ్ల: గుడి కమిటీ వివాదంలో ఒక వ్యక్తిపై మరొక కమిటీ సభ్యులు దాడి చేసి కత్తితో గాయపరిచిన ఘటన పట్టణంలోని గం గమ్మ గుడిలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. ఘటనకు సంబంధించిన తెలిసిన వివరాల మేరకు పట్టణంలోని గంగమ్మ గుడిలో ఈ నెల 15వ తేదీన నూతన కమిటీ సమా వేశం జరగాల్సి ఉంది. అందుకు సంబంధించి పాత కమిటీకి సంబంధించిన లాక వెంకట్రావు గుడిని ఖాళీ చేయాలని అతని భార్య లాక వెంకట్రావమ్మను నూతన కమిటీకి చెందిన కొక్కెర కొండలు అతని అనుచరులు తెలపడంతో పాత కమిటీ సభ్యుడైన యలగాల వెంకట్రామయ్య మధ్యలో వచ్చి లాక వెం కట్రావు ఊరికి వెళ్లాడు, అతను వచ్చేసరికి వారం రోజులు పడుతుంది, అప్పుడు కమిటీ సమావేశం నిర్వహించి మాట్లాడదామని తెలిపాడు. అంతలోనే మాటమాట పెరిగి లాక వెంకట్రావుపై కొక్కెర కొం డలు, అతని అనుచరులు కొబ్బరి బోండాలు కొట్టే కత్తితో దాడి చేశాడు. ఈ దాడిలో యలగాల వెంక ట్రామయ్య తల వెనుక భాగంలో రెండు కత్తి పోటులు, మెడ భాగంలో ఒక కత్తి పోటు, ఈపు భాగంలో మరో కత్తిపోటు మొత్తం నాలుగు కత్తి పోట్లు పడ్డాయి. సమాచారం తెలుసుకున్న పట్టణ సీఐ టీవీ ఆంజనేయులు ఘటనా స్థలానికి చేరుకుని పట్టణంలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం గుంటూరు తరలించారు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వైభవంగా వీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణం



విజయపురిసౌత్: మాచర్ల మండలం పశువే ముల గ్రామంలో వేంచేసి యున్న శ్రీ గోవింద మాంబ సమేత వీర బ్రహ్మేంద్రస్వామి కల్యాణ మహోత్సవం శనివారం వైభవంగా నిర్వహిం చారు. గౌడ సంఘం యూత్ ఆధ్వర్యంలో జరి గిన ఈ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం వేద మంత్రాల నడుమ భాజా భజంత్రీలతో కల్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఆశ్రమానికి ఆర్థిక సాయం



పిడుగురాళ్ల: పట్టణ శివారులోని వీరమ్మ కాల నీలో దీనమ్మ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ నిర్వహిస్తున్న అంబేడ్కర్ అనాథ పిల్లల, వృద్ధాశ్రమానికి ఎండీ ఉస్మాన్ మేస్త్రీ కుటుంబ తరుపున పది వేల ఆర్థిక సహాయం శనివారం అందజేశారు. ఈ సందర్భంగా గురజాల నియోజకవర్గం యువజన నాయ కులు ఎండీ అలీం మాట్లాడుతూ అనాథ పిల్లల వృద్ధుల ఆశ్రమానికి ప్రతి సంవత్సరం రంజాన్ నెలలో తమ ఎండీ కుటుంబం తరుపున పది వేల జీవిత కాలం అందజేస్తామని ఆయన తెలి పారు. కార్యక్రమంలో ఎండీ యువసేన అధ్య క్షుడు జాకీర్, ఆశ్రమ నిర్వాహకులు శంకర్‌రావు తదితరులు ఉన్నారు.

17న వాహనాల వేలం

పిడుగురాళ్ల: పట్టణ పోలీస్ స్టేషన్‌లో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు వేలం వేయడం జరుగుతుందని సీఐ ఆంజనేయులు తెలిపారు. ఈ నెల 17వ తేదీ ఉదయం 10 గం టలకు వేలం వేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సది న్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

గృహ నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలి



గ్రామ సచివాలయంలో సిబ్బందితో మాట్లాడుతున్న ఎంపీడీఓ కోటేశ్వరరావు

మాచర్ల రూరల్: పేదవాడి సొంతింటి కల నెరవే ర్చేందుకు జగనన్న కాలనీలలో, గృహ నిర్మాణాలు వేగవంతంగా చేపట్టేందుకు గృహ నిర్మాణ శాఖాధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎంపీడీఓ కోటేశ్వరరావు కోరారు. శనివారం మండలంలోని కొప్పునూరు, నాగులవరం, చింతలతండ, విపిసౌత్, గ్రామాలలోని సచివాలయ సిబ్బందితో ఆయన మాట్లాడారు. పేదలందరికీ గృహాలు నిర్మిం చి వారికందించాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకునేం దుకు సచివాలయ సిబ్బంది గృహ నిర్మాణ అధి కారులు సమష్టిగా పనిచేసి లబ్ధిదారులకు ప్రభుత్వం సబ్సిడీ పై అందించే ఇసుక, సిమెంట్, ఐరన్ వంటి వాటి పై అవగాహన కల్పించి నిర్మా ణాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో సర్పంచి నోముల కృష్ణ, పం చాయితీ కార్యదర్శులు ఐ శ్రీనివాసరావు, దస్తగిరి, వీఆర్‌ఓలు జలీల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి



అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న ఫైర్ అధికారులు

పిడుగురాళ్ల: వేసవి కాలంలో జరిగే అగ్ని ప్రమాదా లపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పట్టణ ఫైర్ స్టేషన్ ఆఫీసర్ కె. శ్రీనివాసరావు అన్నారు. పట్టణం లోని సినిమాహాల్‌లో అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు అగ్ని మాపక వారత్సవాలు నిర్వ హించడం జరుగుతుందన్నారు. పట్టణంలోని ఆర్ టీసీ బస్టాండ్ సెంటర్, రైల్వే స్టేషన్, జయలక్ష్మీ థియేటర్, పిల్లుట్ల రోడ్డులో సిరి ప్లాజా సెంటర్‌లో ప్రజలకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిం చడం జరిగిందన్నారు. పెట్రోల్ బంకులు, హోటల్, వ్యాపార సముఆయాలు ప్రాంతాలలో ప్రజలు అగ్ని ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్ శ్రీనివా స్‌రెడ్డి, ఎస్‌కెటిపి బాద్‌షా, వి. ధర్మానాయక్, పీహెచ్ పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతన జీవితాన్నివ్వడం అభినందనీయం

- 10 మంది పిల్లలకు కాంక్లియార్ సర్జరీలు
- ఆరంభించిన జిల్లా కలెక్టర్ శివశంకర్, ఎస్పీ రవిశంకర్‌రెడ్డి



సర్జరీలు చేయించుకున్న పిల్లలు, వారి తల్లిదండ్రులకు మెషీన్లను అందజేస్తున్న కలెక్టర్

నరసరావుపేట: మూగ, చెవుడుతో పుట్టిన పదిమం ది పిల్లలకు కాక్లియార్ ఇంప్లాంట్ సర్జరీ ద్వారా వారి జీవితాల్లో వెలుగులు నింపిన డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్ నిర్వాహకులు అభినందనీయులని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం సత్తెనపల్లిరోడ్డులోని డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్ ఆవరణలో నిర్వహించిన కాక్లియార్ ఇంప్లాంట్ సర్జరీచేసిన పిల్లలకు మెషీన్లు అమర్చే ప్రక్రియ ప్రారంభోత్సవానికి వారిద్దరూ వేర్వేరు సమయాల్లో హాజరై విలేకర్లతో మాట్లా డారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఒకేసారి పది మంది మూగ, చెవుడు పిల్లలకు కాక్లియర్ ఇంప్లాం ట్ సర్జరీలు చేయటం పల్నాడు జిల్లాకే గర్వకారణ మన్నారు. సర్జరీలు చేసిన డాక్టర్ రాజేష్ వైద్య బృం దం, డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డికి అభినందనలు తెలి పారు. జిల్లా ఎస్పీ వై. రవిశంకర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఈ పది మంది పిల్లలకి ఈ కాక్లియర్ ఇంప్లాంట్ అమర్చి వారి జీవితాల్లో నూతన వెలుగులు అందజేయటం ఎంతో సంతో షకరమన్నారు. పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్ మెంట్ చైర్మన్ మిట్టపల్లి రమేష్, ఏపీవీవీపీ డీసీ హెచ్ఎస్ డాక్టర్ రంగారావు, తల్లిదండ్రులు పాల్గొ న్నారు.

విద్యుత్ శాఖ తనిఖీలు

బొల్లాపల్లి: మండలంలోని రేమిడిచర్ల సెక్షన్ పరి ధిలో అక్రమ విద్యుత్ కనెక్షన్లపై ఆ శాఖ అధికా రులు శనివారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 34 బృందాలు పాల్గొన్నాయి. ఈ దాడుల్లో 1067 సర్వీసులు తనిఖీ చేసి రూ.1.93 లక్షల అపరాధ రుసుం విధించారు. ఈ మేరకు గుంటూరు విజిలెన్స్ ఈఈ విజయకృష్ణ, నరసరావుపేట ఆపరేషన్ ఈఈ ఎస్. శ్రీనివాస రావు దాడుల్లో పాల్గొని వివరాలు వెల్లడించారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరణ



వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

పిడుగురాళ్ల: పట్టణంలోని కన్నెగంటి హనుమంత్ భవనంలో ఏప్రిల్ 14 నుంచి 30 వరకు జరిగే దేశ వ్యాప్తంగా సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో ప్రచార బేటీలో భాగంగా శనివారం గోడ పత్రికను ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు తెలకపల్లి శ్రీనివాసావు మాట్లాడుతూ దేశంలో నరేం ద్రమోడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించారని విమర్శించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాల ని, విభజన హామీలు అమలు చేయాలని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని, ప్రభుత్వ రంగాన్ని కాపాడాలని, నిరుద్యోగ సమస్యలను పరిష్కరిం చాలని నిత్యావసర వస్తువుల ధరలను ప్రజలకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ సాధన కోసం ఈ నెల 14 నుంచి 30 వరకు ప్రచార బేటీలో ప్రజా నీకం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు, సంపతి వెంకట కృష్ణ, షేక్ బాబు, కోటా సాయికుమార్ పాల్గొ న్నారు.

ప్రశాంతంగా ముగిసిన 10వ తరగతి పరీక్షలు

వెల్దుర్తి: మాచర్ల నియోజక వర్గంలో గత కొన్నిరోజులుగా జరుగుతున్న పదవ తరగతి పరీక్షలు శనివారంతో ప్రశాంతంగా ముగిశాయి. మాచర్ల, మాచర్ల రూరల్, దుర్గి, వెల్దుర్తి, కారంపూడి, రెంటచింతల మండలాలోని పలు సెంట ర్లో పదవ తరగతి పరీక్షలు నిర్వహించినట్లు ఆయా మండలాల ఎంఈఓలు తెలిపారు. పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని మౌలిక వసతులు కల్పించడం జరిగిందన్నారు. వచ్చే నెల రెండవ వారంలో ఫలితాలు ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష కేం ద్రాల వద్ద ఎలాంటి ఇబ్బంది లేకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహిం చారు.

ముగిసిన పది పరీక్షలు

క్రోసూరు: మండలంలో పదోతరగతి పరీక్షలు శనివారంతో ప్రశాంతంగా ముగిసాయి. మండలంలో ఏర్పాటు చేసిన ఐదు పరీక్షా కేంద్రాల ద్వారా 926 మంది విద్యార్థులకు గాను 900 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 26 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఈనెల 3 వ తేదీ నుంచి ప్రారం భమై శనివారంతో ముగిసాయని ఎంఈఓ ఏసురత్నం తెలియచేశారు.